



# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

## నిజామాబాద్ కామారెడ్డి

శనివారం 31 మే 2025    5 పేజీలు

## ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు

# అన్ని విధాలుగా తోడ్పాటు

### - ప్రభుత్వ సలహాదారు పోచారం శ్రీనివాస్ రెడ్డి

### - కలెక్టర్ తో కలిసి సామూహిక ఇళ్ల నిర్మాణాలకు భూమి పూజ

**సూర్య నిజామాబాద్, జిల్లా ప్రతినిధి**



నిరుపేద కుటుంబాల సొంతింటి కలను సాకారం చేయాలనే బృహత్తర సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇళ్ల పథకం అమలు చేస్తోందని ప్రభుత్వ సలహాదారు, బాన్సువాడ శాసన సభ్యులు పోచారం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఈ పథకం ద్వారా ఇంటి నిర్మాణానికి ముందుకు వచ్చే లబ్ధిదారులకు ప్రభుత్వ పరంగా అన్ని విధాలుగా తోడ్పాటు అందిస్తామని భరోసా కల్పించారు. నిజామాబాద్ జిల్లా బాన్సువాడ శాసన సభ నియోజకవర్గంలోని పోతంగల్ మండలం హంగర్గఫారంలో 40 మంది లబ్దిదారులకు మంజూరు అయిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు శుక్రవారం (మిగతా 2లో)



## మంత్రి పదవి రేసులో

# ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు

**సూర్య నిజాంసాగర్**

రాష్ట్రంలో త్వరలో జరగనున్న మంత్రివర్గ విస్తరణలో మంత్రి పదవి రేసులో జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు ఉన్నారు .ఎస్సీ నియోజకవర్గమైన జుక్కల్ నియోజకవర్గం అభివృద్ధిలో వెనుకబడి ఉంది.ఈసారి మంత్రివర్గ విస్తరణలో జుక్కల్ నియోజకవర్గానికి మంత్రి పదవి కేటాయించాలని అధిష్టానం వద్ద ఆయన తనవంతు ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. జుక్కల్ నియోజకవర్గం ఏర్పాటైనప్పటినుండి ఇప్పటివరకు ఒక్కసారి కూడా నియోజకవర్గానికి మంత్రి పదవి దక్కలేదు.ఈసారి ఎలాగైనా జుక్కల్ నియోజకవర్గానికి మంత్రి పదవి కేటాయించాలని ఆయన పట్టుపడుతున్నట్లు తెలుస్తోంది. మంత్రి పదవి కోసం జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు కు కలిసి వచ్చే అంశాలు విద్యావంతుడు కావడం, సమస్యల పట్ల అవగాహన ఉండడం, వాక్చాతుర్యం కలిగిన నేత, నియోజకవర్గంలో ప్రజల మధ్య ఉంటూ ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు తీరుస్తూ ఉండడంతో ఆయనకు ప్రజా నాయకుడిగా మంచి పేరు వచ్చింది. జుక్కల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆయన



ఉదయం నుండి రాత్రి 12 గంటల వరకు ప్రజలకు అందుబాటులో ఉంటూ, ప్రజల విన్నపాలను ఓపిగ్గా వింటూ ప్రజల సమస్యలు తీరుస్తూ ఉండడంతో ఆయనకు ప్రజాదారణ పొందిన నాయకుడిగా మంచి పేరు వచ్చింది.ప్రజలకు అందుబా టులో ఉంటూ ప్రజల సమస్యలను ఆయన పరిష్కరించేందుకు చేస్తున్న కృషిని చూసిన ప్రజలు ఇన్నాళ్లు మా నియోజకవర్గానికి ఇలాంటి ఎమ్మెల్యే దొరకలేదని చర్చించు కుంటున్నారు.ప్రజల సమస్యలను తీరుస్తూ ప్రజా (మిగతా 2లో)

## ఆవులను అమ్మకాలు

# కొనుగోలు చేయవద్దు

### - బోధన్ ఏసిపి శ్రీనివాస్

**సూర్య రెంజల్**

2లో



## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు

# ఉచితంగా ఇసుక సరఫరా

### -ఇందిరమ్మ ఇండ్లను త్వరగా నిర్మించుకోవాలి

### -జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

**సూర్య,లింగంపేట్**



ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు ఉచితంగా ఇసుక సరఫరా చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు.శుక్రవారం లింగంపేట్ మండల కేంద్రంలోని ఫార్మీన్ బేగం ఇంటి నిర్మాణానికి ముగ్గు పోసి మార్కోటి ఇచ్చి కొబ్బరికాయ కొట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లబ్ధిదారులకు మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను త్వరగా నిర్మించుకోవాలని పేర్కొన్నారు.ఉచిత ఇసుక సరఫరకు రవాణా లేబర్ ఖర్చులు లబ్ధిదారులు చెల్లించవలసి ఉంటుందని తెలిపారు.బేస్మెంట్ వరకు నిర్మించుకున్న వారికి



లక్ష రూపాయలు లబ్ధిదారులు ఖాతాలో జమ చేయడం జరుగుతుందని అన్నారు. దశలారీగా నిర్మాణం బట్టి పూర్తయిన ఇండ్లకు మొత్తం ఐదు లక్షల రూపాయలు చెల్లించడం జరుగుతుందని అన్నారు.అనంతరం మత్తడి కిందిపల్లిలో నిర్వహిస్తున్న సానిటేషన్ కార్య క్రమాన్ని సందర్శించి పరిశీలించారు.వర్షాకాలం ప్రారంభానికి ముందే మురికి కాలువలలోని చెత్తను తొలగించాలని అన్నారు.ప్రతి శుక్రవారం డ్రైడే ఫ్రైడే కార్యక్రమం నిర్వహించాలని(మిగతా 2లో)

# వైద్యుల నిర్లక్ష్యంతో మహిళా మృతి

**సూర్య - మోపాల్**



నిజామాబాద్ నగరంలో ఓ ప్రైవేట్ అస్పత్రిలో డాక్టర్ల నిర్లక్ష్యంతో ఓ మహిళా మృతి చెందింది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం వేల్పూర్ మండల్, పడిగెల్ గ్రామానికి చెందిన కవిత (32)ను నగరంలోని హైదరాబాద్ రోడ్డు లో గల ఓ అస్పత్రికి గురువారం తీసుకొచ్చారు. కవితకు స్పయినల్ ప్రాబ్లమ్ ఉందని. ఆపరేషన్ చేయాలని డాక్టర్లు చెప్పారు. దీనితో ఆమె భర్త సురేష్ డాక్టర్ల సూచన మేరకు ఆపరేషన్ కు సిద్ధమయ్యారు. గురువారం ఉదయం 11గంటల నుంచి సాయంత్రం 6 గంటలవరకు డాక్టర్లు ఆపరేషన్ చేసారని సురేష్ తెలిపారు. ఆపరేషన్ అనంతరం వెంటిలేటర్ పై ఉంచారాని, శుక్రవారం ఉదయం (మిగతా 2లో)

# ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు అన్ని విధాలుగా తోడ్పాటు

**(మొదటి పేజి తరువాయి)**

ఆయన సామూహిక భూమి పూజ చేశారు. కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజు, బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో తదితరులతో కలిసి పోచారం ఈ కార్యక్రమంలో భాగస్వాములయ్యారు.కోటగిరి, పోతంగల్ మండలాలకు చెందిన 510 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరీ పత్రాలు (ప్రొసీడింగ్స్) అందజేశారు. అంతకుముందు కోటగిరి మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా నిర్మించిన మోడల్ ఇంటిని సందర్శించి లాంఛనంగా ప్రారంభించారు. 400 చదరపు అడుగుల విస్తీర్ణంలో రూ. 5 లక్షల లోపు వ్యయంతో ప్రణాళికాబద్ధంగా పూర్తి చేసిన ఇంటి నిర్మాణ ఖర్చు, పనుల వివరాల గురించి సంబంధిత అధికారులను అడిగి తెలుసు కున్నారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మోడల్ ఇంటిని సందర్శింపజేసి, నిర్ణీత వ్యయంతో ఇల్లు నిర్మించుకునేలా ప్రోత్సహించాలని సూచించారు. హంగర్గఫారంలో ఏర్పాటు చేసిన సభలో ప్రభుత్వ సలహాదారు పోచారం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, సమాజంలో ధనికులు, పేదలు ఎవరైనా సరే సుఖంగా జీవించాలంటే ఇల్లు, ఇల్లాలు ఎంతో అవసరం అవుతాయని అన్నారు. దీనిని గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ పథకం కింద పేదలకు ఇళ్ల నిర్మాణాలకు రూ. 5 లక్షల చొప్పున ఆర్థిక సహాయం అందజేస్తోందని అన్నారు. ఈ నిధులను లబ్ధిదారులు ఒక్క నయాపైసా కూడా తిరిగి కట్టాల్సిన అవసరం లేదని సూచించారు. ఇళ్ల మంజూరీ కోసం ఎవరికీ ముడుపులు ఇవ్వకూడదని, అధికారుల చుట్టూ తిరగాల్సిన పని లేకుండా అర్హులైన పేదలను గుర్తించి దశల వారీగా ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తున్నామని పోచారం తెలిపారు. కుల మతాలు, రాజకీయాలకు అతీతంగా అర్హత ప్రాతిపదికన లబ్దిదారుల ఎంపిక జరుగుతుందని స్పష్టం చేశారు. పొరుగున ఉన్న మహారాష్ట్ర లో అక్కడి ప్రభుత్వం ఒక్కో ఇంటి నిర్మాణానికి కేవలం లక్షా 25.వేల రూపాయలను మాత్రమే ఇస్తోందని, భారత దేశంలోనే మరెక్కడా లేని విధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని తెలంగాణ ప్రభుత్వం ఒక్కో ఇంటి నిర్మాణానికి రూ. 5 లక్షల ఆర్థిక సహాయం అందిస్తోందని అన్నారు. లబ్దిదారులకు ఇళ్ల నిర్మాణానికి అవసరమైన ఇసుకను ఉచితంగా అందించేలా, తక్కువ ధరకు ముడి సరుకులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకున్నామని వివరించారు. గ్రామ పంచాయతీ కార్యదర్శులు ఇళ్ల నిర్మాణాల ప్రగతిని నిశితంగా పర్యవేక్షిస్తూ, లబ్దిదారులకు సహకారం అందించాలని సూచించారు. ఇదివరకు రాష్ట్రంలోనే అత్యధికంగా బాన్సువాడ నియోజకవర్గంలో 11 వేల రెండు పడక గదుల ఇళ్లను నిర్మించి, పేదలకు అందించామని గుర్తు చేశారు. అదే తరహాలో ప్రస్తుతం అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసి వాటి నిర్మాణాలు పూర్తి చేసుకునేలా కృషి చేస్తున్నామని అన్నారు. కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు మాట్లాడుతూ, తొలి విడతలో ప్రభుత్వం నివేశన స్థలాలు కలిగి ఉన్న వారికి ఇందిరమ్మ ఇళ్ళను మంజూరు చేస్తోందని తెలిపారు. ఒక్కో అసెంబ్లీ నియోజకవర్గంలో మొదటి విడతగా 3500 చొప్పున మంజూరు చేయడం జరిగిందని అన్నారు. లబ్ధిదారులు చేపట్టే ఇంటి నిర్మాణ దశలను అనుసరిస్తూ నాలుగు విడతలలో రూ. ఐదు లక్షలను వారి బ్యాంకు ఖాతాలో జమ చేస్తుందని సూచించారు. బేస్మెంట్ లెవెల్ వరకు నిర్మాణం పూర్తి అయిన వెంటనే ఒక లక్ష రూపాయలు, రూఫ్ లెవెల్ కు మరో లక్ష రూపాయలు ఖాతాలో జమ చేస్తుందని అన్నారు. రూఫ్ వేశాక రెండు లక్షల రూపాయలను, నిర్మాణం పూర్తయ్యాక మిగతా లక్ష రూపాయలు ఖాతాలో జమ చేస్తుందని సూచించారు. మంజూరీలు అందుకున్న లబ్ధిదారులు ఎలాంటి అపోహలకు లోను కాకుండా తక్షణమే నిర్మాణ పనులు ప్రారంభించాలని హితవు పలికారు. ఈ పథకానికి నిధుల కొరత లేదని, పైలెట్ గ్రామాలలో రూఫ్ లెవెల్, లెంటల్ లెవెల్ వరకు నిర్మాణాలు పూర్తి చేసుకున్న 355 మందికి ఇప్పటికే వారి ఖాతాలలో డబ్బులు జమ చేశామని కలెక్టర్ తెలిపారు. అధికారులు ఇళ్ల నిర్మాణాలు నిరంతరం పర్యవేక్షిస్తూ, ప్రతీ సోమవారం నిర్మాణ దశలను బట్టి లబ్ధిదారుల ఖాతాలలో డబ్బులు జమ చేస్తారని అన్నారు. ఈ కార్యక్రమాలలో అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, లబ్దిదారులు పాల్గొన్నారు.

# మంత్రి పదవి రేసులో ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు

**(మొదటి పేజి తరువాయి)**

నాయకుడిగా మంచి పేరు తెచ్చుకుంటూ ప్రజల మనసులను దోచుకున్నారు.నియోజకవర్గ అభివృద్ధి కోసం ఆయన ఆహర్నిశలు కృషి చేస్తున్న తీరు, ఆయనకు కలిసి వచ్చే అంశాలు. అధిష్టానం వద్ద ఆయనకు సత్సంబంధాలు ఉండడం,పార్టీకి విధేయుడిగా ఉండడం,మంచి పేరు ఉండడం ఎల్లప్పుడు నియోజకవర్గంలో ప్రజల మధ్య ఉంటూ ప్రజల సమస్యలు పరిష్కరిస్తూ ఉండడం, ఎల్లప్పుడూ నియోజకవర్గ అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తూ ఉండడం,నియోజకవర్గంలోని ఏ గ్రామంలో ఎవరికీ ఏ ఆపద వచ్చిన, ఏ సమస్య ఉన్నా ప్రజలు ఆయన వద్దకు స్వయంగా వెళ్లి సమస్యను విన్నవించుకుంటే ఆ సమస్యలను ఆయన పరిష్కరిస్తూ ఉండడంతో ఆయనకు ప్రజల్లో ప్రజా నాయకుడనే పేరు వచ్చింది.నియోజకవర్గంలో అధికారులు కానీ పార్టీ నాయకులు గాని అవినీతికి పాల్పడితే సహించేది లేదంటూ సభల్లో సమావేశాల్లో చెబుతూ ఉండడంతో ప్రజలు సంతోషిస్తున్నారు.అవినీతిని సహించేది లేదంటూ బహిరంగ సభలో చెబుతూ ఉండడంతో ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రజల పనులు త్వరగా జరుగుతున్నాయి.నియోజవర్గంలోని అన్ని మండలాల్లో ఆయన తిరుగుతూ ప్రజల మధ్య ఉంటున్నారు.జుక్కల్ నియోజకవర్గ అభివృద్ధి కోసం ఆయన చేస్తున్న కృషికి ఈసారి మంత్రివర్గ విస్తరణలో మంత్రి పదవి వస్తే నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందుతుందని నియోజకవర్గ ప్రజలు ఆశిస్తున్నారు. ప్రజల్లో ఉంటూ, ప్రజల మధ్య తిరుగుతూ సామాన్యుడిలా పని చేసే ప్రజా నాయకుడికి మంత్రి పదవి వస్తే వెనుకబడిన జుక్కల్ నియోజకవర్గం అభివృద్ధి చెందుతుంది. ఈసారి జుక్కల్ నియోజకవర్గానికి మంత్రి పదవి కేటాయించాలని జుక్కల్ నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు కోరుతున్నారు.

# మోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన బిజెపి నాయకులు

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

భారతీయ జనతా కిసాన్ మోర్చా కామారెడ్డి శాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర శాఖ పిలుపు మేరకు 14 పంటలకు %మీస్రా% (కనీస మద్దతు ధర) పెంచి రైతుల మోముల్లో సంతోషాన్ని తెచ్చిన ప్రధాని మోదీ చిత్ర పటానికి కామారెడ్డి జిలా కేంద్రంలోనీ నిజాం సాగర్ చౌరస్తా లో పాలాభిషేకం చేయటం జరిగింది. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా అధ్యక్షుడు నీలం చిన్న రాజులు మాట్లాడుతూ రైతన్నల సంక్షేమం కోసం మన మోదీ చేస్తున్న మంచికై చేస్తున్న నరేంద్ర మోదీ కి మద్దతుగా నేడు కిసాన్ మోర్చా నాయకులు పాలాభిషేకం చేయటం జరిగింది అని, అన్నదాతలకు అండదండగా నిలుస్తున్న నరేంద్ర మోదీ కి సదా, సర్వదా రుణపడి ఉంటామని అన్నారు. అన్నదాతకు మోదీ మద్దతు 14 ఖరీఫ్ పంటలకు ధర పెంపు చేసిందని, వరి మద్దతు ధర పెంపుతో క్వింటాకు రూ.2,369 అయిందని అన్నారు. ఒక వైపు కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం జిలుగులు, జనుము సబ్సిడీ విత్తనాలపై రెట్టింపు చేసి రైతులపై కక్ష సాధింపు చేస్తుందని అన్నారు. అంతే కాకుండా ఎంఎస్పీకై రూ. 2.70 లక్షల కోట్ల కేటాయింపు హర్షణీయం అని అన్నారు. రైతులకు వడ్డీ రాయితీకై రూ. 15,642 కోట్ల నిధులు, పెట్టుబడిపై రైతులకు 50% లాభం ఉండేలా నిర్ణయం మోది ప్రభుత్వం రైతుల పట్ల చిత్తశుద్ధి తెలియజే స్తుందని అన్నారు. గతేడాదితో పోలిస్తే ఎంఎస్పీ పెరిగిన పంటలు వరి సాధారణ, గ్రేడ్-ఏ కి క్వింటాలు రూ.69 పెంపు, జొన్నలు క్వింటా రూ. 328 పెంపు, సజ్జలు క్వింటా రూ.150 పెంపు, రాగులు క్వింటా రూ.596 పెంపు, మొక్కజొన్న క్వింటా రూ.175 పెంపు, కందిపప్పు క్వింటా రూ.450 పెంపు, పెసర్లు క్వింటా రూ.86పెంపు, మినుములు క్వింటా రూ.400 పెంపు, వేరుసెనగ క్వింటా రూ.480 పెంపు, పొద్దుతిరుగు క్వింటా రూ.441 పెంపు, సోయాబీన్ క్వింటా రూ.436 పెంపు,




కుసుములు క్వింటా రూ.579 పెంపు, ఒలిసెలు క్వింటా రూ.820 పెంపు పత్తి క్వింటా రూ.589 పెంపు జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిజెపి అధ్యక్షులు నీలం చిననాధులతో పాటు కిసాన్ మోర్చా అధ్యక్షులు భాస్కర్ రెడ్డి అధ్యక్షులు నంది వేణు జిల్లా ప్రధాన కార్యదర్శి రవీందర్రావు బిజెపి జిల్లా కార్యదర్శి నరేందర్ రెడ్డి నాయకులు లింగారావు రాష్ట్ర కిసాన్ మోర్చా నాయకులు గంగారెడ్డి ఉపాధ్యక్షులు కంకర విటల్ రమేష్ రెడ్డి కడెం శ్రీకాంత్ తుమ్మ బాలకిషన్ ఆనందరావు పాల్గొన్నారు.

## ఆవులను అమ్మకాలు కొనుగోలు చేయవద్దు

**సూర్య రెంజల్**

బక్రీద్ పండుగ సందర్భంగా సంతలో ఆవులను అమ్మకాలుగాని, కొనుగోలుగాని చేయవద్దని బోధన్ ఏసిపి శ్రీనివాస్ హెచ్చరించారు. శుక్రవారం రెంజల్ మండలంలోని సాటపూర్ రైతు వేదికలో అమ్మకదారులకు, కొనుగోలుదారులకు, వ్యాపారస్తులకు అవగాహన కార్యక్రమాన్ని ఎస్సై చంద్రమోహన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... బక్రీద్ పండుగ సందర్భంగా సంతలో ఆవులను మరియు దూడలను కొనుగోలు గాని అమ్మకాలు కానీ చేసినట్లయితే, వారిపై చట్టపరమైన చర్యలు, క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరుగుతుందని ఏసిపి హెచ్చరించారు. సంతలో పశు వైద్యాధికారి ధ్రువీకరణ ఇచ్చిన తర్వాత సంతకు సంబంధించిన సంత పంచాయితీ సంబంధించిన రసీదును తీసుకోవాలన్నారు. ఆవులను మరియు గోవులను కానీ పరిమితికి మించి వాహనాలలో తరలించినట్లయితే వారిపై కూడా కేసులు నమోదు చేయడం జరుగుతుందని ఏసిపి అన్నారు. ఈ సమావేశంలో బోధన్ రూరల్ సీఐ విజయ్ బాబు, పశు వైద్యాధికారి విట్టల్ పంచాయతీ కార్యదర్శి మహబూబ్ అలీ, మాజీ సర్పంచ్ ఎకార్ పాషా, వ్యాపారస్తులు తదితరులు పాల్గొన్నారు.

## వైద్యుల నిర్లక్ష్యంతో మహిళా మృతి.

**(మొదటి పేజి తరువాయి)**

మృతి చెందిందని చెప్పారని ఆయన వాపోయాడు. ఆపరేషన్ చేయడంలో డాక్టర్ల నిర్లక్యం వహించడంతోనే తన భార్య మృతి చెందిందని ఆరోపించాడు.ఘటన స్థలానికి నిజామాబాద్ సీఐ శ్రీనివాస్ రాజు,ఎసైలు చేరుకొని పరిశీలించారు.ఈ ఘటన పై పోలీసులు వివరాలు సేకరించారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు ఉచితంగా ఇసుక సరఫరా

**(మొదటి పేజి తరువాయి)**

అధికారులకు సూచిం చారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి సురేందర్,గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్ట్ అధికారి విజయపాల్ రెడ్డి,జిల్లా పంచాయతీ అధికారి మురళి,ఎంపీడీవో నరేష్, ఎంపీఓ మలహరి,ఏపిఎం చామంతుల శ్రీనివాస్, పంచాయతీ ఈవో శ్రావణ్ కుమార్, గ్రామపంచాయతీ సిబ్బంది బట్టు సాయిలు, తదితరులు ఉన్నారు.

## వివాహ శుభకార్యంలో పాల్గొన్న టిపిసిసి కార్యదర్శి

**సూర్య- బిక్కనూర్**



మండలంలోని బస్వాపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ కార్యకర్త ఆనంద్ వివాహం శుక్రవారం జరిగింది. ఈ వివాహ శుభకార్యానికి టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బద్దం ఇంద్రకరణ్ రెడ్డి హాజరై నూతన వధువు వరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. టిపిసిసి ప్రధాన కార్యదర్శి వెంట కాంగ్రెస్ పార్టీ దోమకొండ మండల అధ్యక్షుడు అనంతరెడ్డి, గ్రామ మాజీ సర్పంచ్ తుడుం స్వామి, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు తుడుం జీవన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఉన్నారు

## జుక్కల్ ఎమ్మెల్యేకు మంత్రి వర్గంలో స్థానం కల్పించాలి

**సూర్య- బాన్సువాడ**



విద్యావంతుడు, నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత జుక్కల్ ఎమ్మెల్యే లక్ష్మీకాంతరావు కు మంత్రివర్గంలో స్థానం కల్పించాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు విజ్ఞప్తి చేశారు. మద్నూర్ మండలం మీర్జాపూర్ హనుమాన్ మందిరం ఆలయ కమిటీ చైర్మన్ రామ్ పటేల్ స్థానిక నాయకులు తో కలిసి శుక్రవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు.జుక్కల్ నియోజకవర్గం ఏర్పాటు నుంచి ఇప్పటివరకు మంత్రి పదవి దక్కక ఈ ప్రాంతానికి అన్యాయమే జరిగిందన్నారు. అధికార పార్టీ ఎమ్మెల్యేగా ఒక విద్యావంతునిగా జుక్కల్ కు ప్రాతినిధ్యం వహిస్తున్న తోటా లక్ష్మి కాంతారావుకు మంత్రి పదవి ఇచ్చి న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.పార్టీ అధిష్టానం,రాష్ట్ర ముఖ్యమంత్రి ఈ విషయంలో ఆలోచించాలని కోరారు. జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మి కాంతారావు కు మంత్రి పదవి ఇస్తే, ఈ ప్రాంతాన్ని మరింత అభివృద్ధిలోకి తీసుకెళ్తారన్నారు. వెనుకబడిన ప్రాంతమైన జుక్కల్ నియోజకవర్గం అన్ని రంగాల్లో పోటీ పడాలంటే తప్పనిసరిగా మంత్రి పదవి ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో మద్నూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పరమేష్ పటేల్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు హనుమాన్లు స్వామి, కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు వట్నాల వార్ రమేష్ లు ఉన్నారు.

# రైతులకు అండగా మోడీ ప్రభుత్వం

## -జిల్లా అధ్యక్షుడు నీలం చిన్న రాజులు

సూర్య,లింగంపేట్

రైతులకు అండగా మోడీ ప్రభుత్వం నిలుస్తుందని భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు నీలం చిన్న రాజులు అన్నారు.మోడీ ప్రభుత్వం రైతుల కు గిట్టు బాటు ధర పెంచడంతో శుక్రవారం లింగంపేట్ మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో రైతులు,బిజెపి నాయకులు మోడీ చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతే రాజుగా పిలవబడే మన భారతదేశంలో రైతుల పక్షాన నిలిచినటు వంటి నాయకుడు నరేంద్ర మోడీ అన్నారు.రైతు యొక్క కన్నీటి భాదాల నుండి రైతే రాజుగా మారాలంటే రైతు పండించి నటువంటి ధాన్యాని కి పంటకు గిట్టుబాటు ధరలు పెంచి రైతులకు చేదోడు వాదోడుగా రైతు అభివృద్ధికి బిజెపి ప్రభుత్వం కృషి చేస్తుందని పేర్కొన్నారు. అనంతరం జిల్లా ప్రధాన కార్యదర్శి రవీందర్ రావు మాట్లాడుతూ దేశానికి రైతు వెన్నుముక అలాంటి రైతులకు న్యాయం చేయగలిగేటువంటి పార్టీ బిజెపి పార్టీ మోడీ ప్రభుత్వమే అని అన్నారు. అసెంబ్లీ కన్వీనర్ లింగారావు మాట్లాడుతూ మోడీ పెంచినటువంటి ఈ పంట ధరలు రైతు



కుటుంబాలకు ఎంతో మేలు చేశాయని రైతుల పాలిట ఈ పంట ధరల పెంపు అనేది వారి అభివృద్ధికి నిదర్శనమని అన్నదాతలు సంతోషిస్తు న్నారని అన్నారు.లింగంపేట్ మండల అధ్య క్షులు బొల్లారం క్రాంతి కుమార్ మాట్లాడుతూ గత తొమ్మిది సంవత్సరాల నుండి క్వింటాలుకు 1400 రూపాయలు ఉన్నటువంటి దానిని 2369 రూపాయలు,మినుములు 5000 రూపాయల నుండి 7800 రుపాయలు,కందులు 4560 రూపాయల నుండి 8000 రూపాయలు ,పెసర్లు 4600 నుండి 8768 రూపాయలు, జొన్న 2300 నుండి 3749 రుపాయలు, మొక్కజొన్న 800 నుండి 2400 రుపాయలు, సజ్జలు 1300 నుండి 2775 రుపాయలు, రాగులు 2000 నుండి 4886 రూపాయలు, నువ్వులు 4200 నుండి 9846 రుపాయలు, వేరుశనగ 3600 నుండి 7263 రుపాయలు, సన్ఫ్లవర్ 3800 నుండి 7721 రుపాయలు,పత్తి 3400 నుండి 8110 రుపాయలు,పెంచి మోడీ ప్రభుత్వం అన్నదాతలకు అండగా నిలుస్తూ రైతు ను రారాజుగా రైతు కన్న కలలను సహకార చేశాడు అన్నారు.దేశ అభివృద్ధి రైతాంగ అభివృద్ధి కేవలం బిజెపి ప్రభుత్వంతో మాత్రమే సాధ్యమని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు మహారాజుల మురళి,పెద్ది శివయ్య, జక్సాని దత్తు రాములు, విష్ణు,గొల్ల సాయిలు, అంధ్యాల ఉదేష్,కిసాన్ సంగ్,చేపూరి పోశెట్టి, బిజెపి తడవాయి మండల అధ్యక్షులు సంతోష్ రెడ్డి,బీజేవైఎం జిల్లా సెక్రెటరీ ప్రభాకర్ రావు, మాసుల శ్రీనివాస్,నవీన్ కుమార్, నరేష్, చేపురి వంశీ, మేదరి ప్రసాద్, నారాయణ, చిరంజీవి, పెద్ద బోయిన అనిల్,కోలా అల్లూరి, దాసరి సాయిలు,బొల్లు గణేష్,సంపత్ కుమార్, సంతోష్,భీమయ్య, ముకుంద రెడ్డి,రాకేష్,శివ, బాను,బాలు లింగంపేట రైతులు తదితరులు పాల్గొన్నారు.

## చెక్కులను పంపిణీ చేసిన ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ

సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి



అనారోగ్యంతో ఆసుపత్రిపాలైన బాధితులకు సీఎంఆర్ఎఫ్ నిధుల నుండి 18 లక్షల రూపాయల వరకు చెక్కులను పంపిణీ చేసినట్లు ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ తెలిపారు.. కామారెడ్డి పట్టణం లోని కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయము లో ప్రభుత్వ సలహాదారు మొహమ్మద్ అలీ షబ్బీర్ కామారెడ్డి నియోజకవర్గానికి చెందిన వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి (CMRF) చెక్కులను దాదాపు 18 లక్షల రూపాయలు లబ్దిదారులకు పంపిణి చేశారు.ఈ సందర్భంగా షబ్బీర్ అలీ గారు మాట్లాడుతూకామారెడ్డి నియోజకవర్గంలోనీ పలు గ్రామాలలోని బాధితులకు సీఎం సహాయ నిధి నుండి నిధులు మంజూరు చేయించడం జరిగింది అన్నారు.అనారోగ్యంతో అప్పుల పాలైన వారికి సీఎంఆర్ఎఫ్ చెక్కులు ఎంతో కొంత ఉపశమనం కలిగిస్తాయి అన్నారు.పేదలకు సహాయంగా అండగా. నియోజకవర్గ ప్రజల మంచి మాత్రమే కోరుకుంటా మన్నారు.ఇందిరమ్మ ఇండ్లు మరియు కొత్త రేషన్ కార్డులు అర్హులకు అందిస్తాం.ఎన్నికల్లో ఇచ్చిన హామీల కంటే ఎక్కువగానే అమలు చేస్తున్నాం రుణమాఫీ చేసి చూపించాం రైతు భరోసా అంది స్తున్నాం. మహిళలకు ఉచిత బస్సు 500 రూపాయలకు గ్యాస్ సిలిండర్ 200 యూనిట్ వరకు ఉచిత విద్యుత్ అందిస్తున్నాం అన్నారు.రాజీవ్ యువ వికాసం పథకము ద్వారా నిరుద్యోగ యువతి యువకులు ఉపాధి పొందచ్చు. భూభారతి ద్వారా రైతుల సమస్యలుశాశ్వతంగా తొలిగిపోతాయి అన్నారు. ఈ కార్య క్రమంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు కైలాస్ శ్రీనివాసరావు పట్టణ అధ్యక్షులు కొండరాజు కామారెడ్డి మండల అధ్యక్షులు గూడెం శ్రీని వాస్ రెడ్డి నాయకులు గురువుల శ్రీని వాస్ ఐరన్ సందీప్ చందు లక్కపత్ని గంగాధర్ పంచముఖి హనుమాన్ ఆల య కమిటీ చైర్మన్ వైద్య కిషన్ రావు భీమరాజు తదితరులు పాల్గొన్నారు.



## వక్ఫ్ బోర్డ్ చట్టానికి వ్యతిరేకంగా నిరసన

సూర్య- బాన్సువాడ రూరల్.




కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన వక్ఫ్ బోర్డ్ చట్టానికి వ్యతిరేకంగా బాన్సువాడ తంజీముల్ మస్జీద్ ఆధ్వర్యంలో నిరస న కార్యక్రమాలు చేపట్టారు. శుక్రవారం బాన్సువాడ పట్టణంలోని తాడ్కోల్ చౌరస్తా వద్ద మానవహారం చేపట్టి నిరసన తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన వక్ఫ్ బోర్డ్ చట్టం వల్ల ముస్లింలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని, వెంటనే వక్ఫ్ చట్టాన్ని రద్దు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు ఇంతియాజ్, ఎజాస్, వహాబ్, అలిమొద్దీన్ బాబా, యండి. దావూద్, అసద్ బిన్ మొహ్సిన్, అఫ్రోజ్, ముస్లిం యువకులు, తదితరులు పాల్గొన్నారు.

## చెరువులను పరిశీలించిన అధికారులు

సూర్య,భీమ్‌గల్



భీమ్‌గల్ పట్టణంలోని మొగిలి చెరువు నుండి రాతం చేరువులకు దిగువ భాగంలో నీరు వెళ్లేందుకు వీలుగా కాలువ నిర్మాణం చేయనున్నారు. బాల్కొండ నియోజకవర్గం ఇంచార్జి ముత్యాల సునిల్ కుమార్ కోరిక మేరకు గతంలో మాజీ మంత్రి, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి పట్టణం లోని మొగిలి చెరువును సందర్శించిన సంగతి తెలిసిందే. మొగిలి చెరువు ద్వారా దిగువ ప్రాంతం లో ఉన్న రాతం చెరువులోకి నీరు వెళ్లేందుకు గతంలో ఉన్న సాగునీటి కాలువను లేకుండా చేసి ఇంటి స్థలాలు ఏర్పాటు చేసిన సంగతిని మాజీ మంత్రి సుదర్శన్ రెడ్డి గుర్తించారు. కాలువ లేక పోవడం కారణంగా ప్రతి వర్షాకాలం అయ్యప్ప నగర్, విగ్నేశ్వర కాలనీ, కొత్త బస్టాండ్ కాలనీలు నీట మునుగుతున్నాయి. దాంతో ఇరిగేషన్, రెవిన్యూ అధికారులకు కాలువ నిర్మాణం కొరకు సర్వే నిర్వహించి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సుదర్శన్ రెడ్డి ఆదేశించారు. ఈ మేరకు తిరిగి వర్షాకాలం ప్రారంభం కావడం తో శుక్రవారం ఇరిగేషన్, రెవిన్యూ అధికారులు స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి మొగిలి చెరువు ప్రాంతాన్ని మరో మారు పరిశీలన జరిపారు. చెరువు నిండుగా నిండి అలుగు ద్వారా నీరు దిగువ ప్రాంతం లోని రాతం చెరువులోకి వెళ్లేందుకు వీలుగా కాలువ నిర్మాణం చేపట్టెందుకు పరిశీలన జరిపారు. చెరువు ఆయకట్టు రైతులు, స్థానిక లీడర్ల నుండి అభిప్రాయాలు తీసుకున్నారు. కాలువ నిర్మాణం చేసేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేసి వారం రోజుల్లో కాలువ పునరుద్ధరణ కార్యక్రమం చేపడతామన్నారు వీరి వెంట తహసీల్దార్ షబ్బీర్,ఇరిగేషన్ డిఈ నాగేశ్వర్,ఎస్సై మహేష్, మున్సిపల్ కమిషనర్ గోపు గంగాధర్,రెవిన్యూ అధికారులు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బొదిరే స్వామి, టౌన్ ప్రెసిడెంట్ జేజే నర్సయ్య,మల్లెల లక్ష్మణ్,కుంట రమేష్ తదితరులు ఉన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా వైద్యాధికారి

సూర్య,బీర్కూర్



ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శు క్రవారం జిల్లా వైద్యాధికారి డాక్టర్ చంద్రశేఖర్ ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ఆరోగ్య కేంద్రం నుండి అందుతున్న సేవలను స్థానిక వైద్యాధికారులను అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్య కేంద్ర ఆవరణలోని గదులను మరియు మందులు అందజేసే తీరును పరిశీలించారు. అనంతరం వైద్యాధికారి చంద్రశేఖర్ మాట్లాడుతూ వచ్చేది వర్షాకాలం కాబట్టి రాబోవు రోజులలో సంభవించే వ్యాధులు పట్ల తీసుకోవలసిన జాగ్రత్తలపై పలు సూచనలు చేశారు. అనంతరం ఉద్యోగుల హాజరు పట్టికను పరిశీలించి సంతృప్తి చెందారు. ప్రతి ఒక్క సిబ్బంది వచ్చే రోగుల పట్ల మర్యాదగా ప్రవర్తించాలని వారికి అవసరమైనటువంటి సేవలను అందించాలని తెలియజేశారు. ఆయన వెంట డాక్టర్ గిరీష్, శ్రీలేఖ ఆసుపత్రి సిబ్బంది రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల ప్రొసీడింగ్ కాపీలు అందుకున్న భట్టాపూర్ గ్రామస్తులు

సూర్య ఏర్గట్ల



నిజామాబాద్ జిల్లాఏర్గట్ల మండలంలోని భట్టాపూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బాలే శ్రీనివాస్, షేక్ కరీంలు స్థానిక గ్రామ కార్యదర్శి ఆకుల రవితో కలిసి ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ప్రొసిడింగ్ కాపీలు అందజేశారు. అనంతం కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ ప్రొసీడింగ్ కాపీలు అందుకున్న లబ్ధిదారులు ఇల్లు నిర్మించుకోవాలని తెలిపారు. ప్రొసీడింగ్ కాపీలు అందుకున్న గ్రామస్తులు కాంగ్రెస్ పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మొహమ్మద్ రఫీ, చిలుక ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

## మహానాడులో పాల్గొన్న తెలుగుదేశం నాయకులు పైడి గోపాల్ రెడ్డి

### - ముఖ్యమంత్రి చంద్రబాబుతో భేటీ

సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి ఆధ్వర్యంలో కడప జిల్లాలో జరిగిన తెలుగుదేశం మహానాడు కార్యక్రమ ంలో తెలంగాణ రాష్ట్రం నుండి కామారెడ్డి జిల్లా నాయకులు పైడి గోపాల్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా టిడిపి జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు ని కలిసి శు భాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కూడా టిడిపిని బలోపేతం చేసేందుకు టిడిపి నాయకులు కృషి చేయాలని తెలంగాణ ప్రాంత టిడిపి నాయకులు కోరారు పైడి గోపాల్ రెడ్డి జయరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జిగా మహానాడు కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా గోపాల్ రెడ్డితో మాట్లాడుతూ కామారెడ్డి జిల్లాలో కూడా స్థానిక సంస్థల ఎన్నికల్లో టిడిపి నాయకులను నిలబెట్టాలని అలాగే పూర్వ వైభవం తీసుకురావాలని ఆశాభావం వ్యక్తం చేశారు. గోపాల్ రెడ్డి మాట్లాడుతూ తప్పకుండా జిల్లా మొత్తం తిరిగి టిడిపిని మరింత బలోపేతం చేస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు. పైడి గోపాల్ రెడ్డి తో పాటు జిల్లా టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ దేవతల ఉత్సవాలు ప్రారంభం

సూర్య,లింగంపేట్



లింగంపేట్ మండలంలోని పొల్కం ఎట్ గ్రామంలో శుక్రవారం నుండి గ్రామ దేవతల ఉత్సవాలు ప్రారంభ మయ్యి,గ్రామస్తులు నాయికమ్మ తల్లికి ఘనంగా ఎడ్ల బండ్ల ప్రదర్శన నిర్వహించారు. తమను తమ పిల్లలని గ్రామాన్ని చలంగా చూడాలని ప్రజలు తల్లిని వేడుకుని మొక్కులు తీర్చుకున్నారు.ఈ సందర్భంగా గ్రామ పెద్దలు బండారి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ఆదివారం పోచమ్మకు,నల్ల పోచమ్మకు,ఎడ్ల బండ్ల ప్రదర్శన,సోమవారం పోచమ్మకు, బోనాలు, మంగళవారం ఎల్లమ్మకు,ఎడ్ల బండ్ల ప్రదర్శన, గురువారం రథోత్సవం నిర్వహించడం జరుగుతుందన్నారు.గ్రామస్తులు గ్రామ దేవతల ఉత్సవాలను ఆనందోత్సావాల మధ్య ఎలాంటి గొడవలకు తావివ్వకుండా జర్పుకోవాలిని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు వెంకట్ రెడ్డి, సంజీవరెడ్డి,సామ్రాట్,రమేష్,శివకుమార్, నందు,రాజమౌళి,గ్రామ పెద్దలు,యువకులు, పాల్గొన్నారు.

## వదువరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే జాజల సురేందర్

సూర్య ఎల్లారెడ్డి




ఎల్లారెడ్డి పట్టణానికి చెందిన మాజీ సొసైటి చైర్మన్ బోండ్ల సాయిలు మేన కోడలు వివాహ మహొత్సవం ఎల్లారెడ్డి పట్టణ కేంద్రం లోని ముత్యపు రాఘవులు కళ్యాణమంటపం,లో జరిగిన పెళ్లి కి బరసా పార్టి మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ హాజరై వధూవరులకు ఆశిస్తూలు అందజేశారు. ఆయన వెంట మండల నాయకులు, ప్రజాప్రతి నిధులు తదితరులు పాల్గొన్నారు.

# భూభారతి పైలెట్ ప్రాజెక్టులపై భూ పరిపాలన శాఖ కమిషనర్ ఆరా

**- జిల్లా కలెక్టర్**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

పైలెట్ ప్రాజెక్ట్ కింద భూ భారతి కార్యక్రమాన్ని నిర్వహించిన అనుభవాలను జిల్లాలోని మిగతా మండలాల్లోని రెవిన్యూ సిబ్బందికి వివరించ డానికి అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నామని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ తెలిపారు. శుక్రవారం రాష్ట్ర భూ పరిపాలన కమీషనర్ నవీన్ మిట్టల్ పైలెట్ ప్రాజెక్ట్ కింద చేపట్టిన భూ భారతి కార్యక్రమం పై నాలుగు



జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. తొలుత జిల్లాలోని లింగంపేట్ మండలంలో భూ భారతి కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తుల పరిశీలన పై కమీషనర్ సమీక్షిం చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మండలంలో 4225 దరఖాస్తులు రావడం జరిగా యని, వచ్చిన దరఖాస్తులపై కలెక్టర్ వివరిం చారు. ఆమోదం తెలిపిన వాటిలో విజయగాధలు తయారు చేస్తున్నామని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ వి.విక్టర్ పాల్గొన్నారు.

# రైతుల అభివృద్ధే కేంద్ర ప్రభుత్వ ధ్యేయం

**సూర్య- బాన్సువాడ రూరల్**



రైతులను మరింత బలోపేతం చేసేందుకు ప్రధాని నరేంద్ర మోదీ 14 రకాల పంటలకు మద్దతు ధర పెంచడంతో రైతు కుటుంబాల్లో ఆనందం వెల్లివిరుస్తుందని కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి మోహన్ రెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో కేంద్ర ప్రభుత్వం ఖరీఫ్ పంటలకు కనీస మద్దతు ధర పెంచి క్యాబినెట్ ఆమోదం పొందడం తో, ప్రధాని మోదీ చిత్రపటానికి భాజపా నాయకులు పాలాభిషేకం నిర్వహి ంచారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులు అభివృద్ధి చెందాలనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం అనేక పథకాలు ప్రవేశపెడుతుందని పేర్కొ న్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షుడు కోనాల గంగారెడ్డి, జిల్లా కార్యదర్శి శంకర్ గౌడ్, సీనియర్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, చిదురు సాయిలు, బిజెపి రూరల్ అధ్యక్షుడు మజ్జిగ శ్రీనివాస్, పట్టణ ప్రధాన కార్యదర్శి చిరంజీవి, ఉమేష్, బీర్కూరు మండల ప్రధాన కార్యదర్శి యోగి, కౌన్సిల్ సభ్యులు ప్రసాద్, చీకట్ల రాజు, కిషన్ మోర్చా మండల అధ్యక్షులు కొండని గంగారం, రామకృష్ణ, దత్తు, సాయి, అంజయ్య, అనిల్ పాల్గొన్నారు.

# మాజీ డైరెక్టర్ గుల విట్టల్ ను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్

**సూర్య ఎల్లారెడ్డి**



ఎల్లారెడ్డి మండలంలోని తిమ్మారెడ్డి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకుడు ఎల్లారెడ్డి మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ గూల విఠల్ చిన్న కుమారుడు గోవర్ధన్ అమెరి కాలో ఎం.ఎస్ పూర్తి చేసుకొని ఇటీవలే ఉద్యోగంలో చేరారు. కొడుకుకు ఉద్యోగం వచ్చిందని సంతోషించేలోపే రెండు రోజుల క్రితం గుండె పోటుతో చనిపో యాడనే సమాచారంతో తల్లిదం డ్రులకు తీరని శోకం మిగిల్చింది, సమాచారం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ శుక్రవారం తిమ్మారెడ్డికి చేరుకొని ఆ కుటుం బాన్ని పరామర్శించారు. కోడుకు మృతితో శోక సంద్రంలో ఉన్న ఆ తల్లిదం డ్రులకు మనోధైర్యం కల్పించి అండగా తానున్నానని బరోసా ఇచ్చారు. అమెరికా నుండి మృత దేహాన్ని స్వదేశానికి తొందరగా రప్పించేందుకు అన్ని విధాలా ప్రయత్నిస్తున్నానని అన్నారు.మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ వెంట మండల నాయకులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# వడ్డేపల్లి లో ఇందిరమ్మ ఇండ్ల పనులకు భూమి పూజ

**సూర్య నిజాంసాగర్**

మండలంలోని వడ్డేపల్లి గ్రామంలో నూతనంగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మా ణ పనులను గ్రామ పంచాయతీ కార్యదర్శి సతీష్, ఐకెపి ఎపిఎం రామ్ నారాయణ గౌడ్ ల ఆధ్వ ర్యంలో భూమి పూజ చేసి, కొబ్బరి కాయలు కొట్టి పనులను ప్రారంభి ంచారు.అనంతరం వారు మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసుకోవాలన్నారు.ప్రభుత్వం ఇచ్చిన ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సంధ్యారాణి ప్రజాపండరి,,పిట్లం వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ డి.రాజారాం ఇందిరమ్మ కమిటీ సభ్యులు బొజ్జ అంజయ్య,, పాల్త్య రాములు, నిసార్ ఫాతిమా గౌస్, కొత్త కాపు పుష్పల మోహన్ రెడ్డి, పొట్టోల్ల పోచయ్య, ,గృహ నిర్మాణ శాఖ ఏఈ గంగ ప్రసాద్, ఐకెపి సిసి ప్రమోద్ రెడ్డి,లబ్ధిదారులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేసిన ప్రభుత్వ సలహాదారు

**సూర్య రాజంపేట**



రాజంపేట మండలానికి చెందిన లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు. రాజంపేట గ్రామానికి చెందిన పాలేమణెమ్మకు ?16,000, కారేపెం టావ్వాకు ?22,000 చెక్కులను ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ శుక్రవారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా మాట్లా డుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి కట్టుబడి పనిచేస్తుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు యాదవరెడ్డి, కిసాన్ సెల్ మండల అధ్యక్షులు జుకంటి సుధాకర్ రెడ్డి, యూత్ అధ్యక్షుడు కృష్ణరావు, టౌన్ అధ్యక్షుడు బెస్ట్ చెంద్రమ్, మాజీ వార్డ్ సభ్యుడు ఇమ్రాన్ అలీ, NSUI మండల అధ్యక్షుడు జమీల్, మైనారిటీ నాయకుడు రహ్మాత్ తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

**సూర్య రెంజల్**



రాబోయే వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబల కుండా జాగ్రత్తలు తీసుకో వాలని వైద్య అధికారి వినయ్ కుమార్ సూచించారు. శు క్రవారం మండల కేంద్రంలో గ్రామ ప్రజలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ...గ్రామాల్లో ఫీవర్ సర్వే, ఫ్రైడే డ్రైడే కార్యక్రమాలు ఏ మేరకు చేపడుతున్నారో పరిశీలించారు.వర్షాకాలంలో వాతావరణంలో చోటుచేసుకునే మార్పుల ఫలితంగా సీజనల్ వ్యాధులైన మలేరియా, డెంగ్యూ, టైఫాయిడ్, చికెన్ గున్యా వంటి వ్యాధులతో పాటు విషజ్వరాలు ప్రబలే అవకాశం అధికంగా ఉంటుందని తెలిపారు. ఇంటి చుట్టు పక్కల ఎటువంటి అపశుభ్రతను మరియు నీటిని నిల్వ ఉంచరాదని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తీర్ణ అధికారులు శ్రావణ్ కుమార్, కలిపే రవీందర్, ఆరోగ్య కార్యకర్త విజయ, వసంత, ఆశా వర్కర్లు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

# పంచముఖి హనుమాన్ ఆలయ కమిటీ చైర్మన్గా వైద్య కిషన్ రావుకు నియామకం పత్రం అందజేత

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

కామారెడ్డి పట్టణంలోని పంచముఖి హనుమాన్ ఆలయ కమిటీ ఏర్పాటు నియామక పత్రాలు అందజేసిన ప్రభుత్వ సలహాదారు మాజీ మంత్రి మహమ్మద్ షబ్బీర్అలీ. ఈ సందర్భ ంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ దేవుని ముందు అందరూ సమానులే అని, పట్టణంలోని పంచముఖి హనుమాన్ మందిరం చాలా ప్రాముఖ్యత కలిగినదని అన్నారు.ఈ ఆలయ కమిటీ చైర్మన్ మరియు డైరెక్టర్ల నియామక పత్రాలు అందజేయడం ఆనం దంగా ఉందన్నారు.ఆలయ కమిటీ చైర్మన్ గా వైద్య కిషన్ రావు. డైరెక్టర్లుగా భీమ్ రాజ్. దాసోజు శ్రీనివాస్. గంగమని. శంకరయ్యలను నియమించడం జరిగిందన్నారు.కమిటీలు ఎన్నికైన వారు నిస్వార్ధంగా ఆలయ అభివృద్ధికి పాటుపడాలన్న రూ కాంగ్రెస్ హయాంలో దేవాలయాల జీర్ణోద్ధరణ, పునరు ద్ధరణ బాగా జరిగిందని చెప్పారు. మన పాపాలు పోగొట్టి, పుణ్యాలు కలిగి ంచే వాడే దేవుడు, అందుకే దేవుడు అందరివాడు అన్నారు. దైవ సన్నిధి ఆనందాన్ని పెంచుతుందని, అందరికి పంచుతుంది తెలిపారు. ఈ కార్యక్ర మంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కైలాస శ్రీనివాసరావు పట్టణా ధ్యక్షులు పండ్ల రాజు కామారెడ్డి మండలాధ్యక్షులు గూడెం శ్రీనివాస్ రెడ్డి కాంగ్రెస్ నాయకులు గంగాధర్ అరే నీ సందీప్ ఇతర నాయకులు పాల్గొన్నారు.

# రెండు గ్రామాలలో డ్రై డే ఫ్రైడే కార్యక్రమాలు

**సూర్య మేడిపల్లి**




మండలంలోని కొండా పూర్ రంగా పూర్ రెండు గ్రామాలలో శుక్రవారం రోజు డ్రై డే ఫ్రైడే కార్యక్రమాలు జరిగాయి. ఈ కార్య క్రమంలో భాగంగా రెండు గ్రామాలలో గ్రామపం చాయతీ సిబ్బంది ప్రతి వీధి వీధిలో తిరిగి డ్రైనేజీల శుభ్రతను తనిఖీ నిర్వహించి బ్లీచింగ్ చేశారు. ఇండ్లలోని కుళాయిలలో నిలువ ఉన్న నీటిని తొలగించి దోమలు రాకుండా శుభ్రతను పాటించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి ఎస్ డి ఇషాక్ వివో లు సత్యం రావు, త్రివేణి, ఆశాలు వాణి, భాగ్య, వసంత, జయశీల, అంగన్వాడి టీచర్లు రేఖ, భాగ్య, సుశీల, కారో బార్లు సౌందర్య, ప్రసాదు, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# సింగరేణి పాఠశాలలో 40వేల మంది విద్యార్థులకు పైగా విద్యను అభ్యసించారు

**-జిఎం జి.దేవేందర్**

**సూర్య, సెంటినరీ కాలనీ**




సింగరేణి పాఠశాలలో ఇప్పటి వరకు 40 వేల మంది విద్యార్థులకు పైగా విద్యను అభ్యసించారని మందమర్రి జిఎం జి.దేవేందర్ అన్నారు. సింగరేణి హైస్కూల్ మందమర్రి పాఠశాల జూన్-2025 నాటికి 50 సంవత్సరాలు పూర్తి చేసుకుంటున్న తరుణంలో స్వర్ణోత్సవాలను జరుపు కోనున్న నేపథ్యంలో పాఠశాల స్వర్ణోత్సవాల లోగోను మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ జి. దేవేందర్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జిఎం దేవేందర్ మాట్లాడుతూ 1975వ సంవత్సరం జూన్ నెలలో ప్రారంభమైన సింగరేణి ఎయిడెడ్ ఉన్నత పాఠశాల మందమర్రి, ఈ సంవత్సరం 2025 జూన్ నాటికి సరిగ్గా 50 సంవత్సరాలు పూర్తి చేసుకుంటున్నదని, ఈ పాఠశాలలో ఇప్పటివరకు సుమారు 40 వేలకు పైగా విద్యార్థులు విద్యను అభ్యసించి దేశ విదేశాల్లో అనేక హొదాల్లో స్థిరపడ్డారని అన్నారు. సింగ రేణి సంస్థలో అనేక మంది విద్యార్థులు ఉన్నతాధికారులుగా సేవలందిస్తు న్నారని, ఈ పాఠశాలలో విశాలమైన తరగతి గదులు, పది ఎకరాల స్థలంలో విశాలమైన ఆట స్థలము, చక్కటి త్రాగునీరు సౌకర్యము, ఉచిత మధ్యాహ్న భోజనం ప్రభుత్వం, వారిచే అందిస్తున్న ఉచిత పుస్తకాలు, దుస్తులు అనేక వసతులతో కూడిన సైన్స్ ల్యాబ్, డిజిటల్ ల్యాబ్, లైబ్రరీ ,చక్కటి వసతులతో కూడిన టాయిలెట్స్ ఈ పాఠశాల ప్రత్యేకతలు అని అన్నారు. ఈ కార్యక్రమంలో సింగరేణి ఎడ్యుకేషన్ సొసైటీ కార్యదర్శి జి.శ్రీనివాస్, సింగరేణి హైస్కూల్ కరస్పాండెంట్ శ్యాంసుందర్, సింగరేణి కాలరీస్ పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ జి.శ్రీనివాసరావు, పాఠశాల ప్రధానో పాధ్యాయులు పురుషోత్తం, అధ్యాపకులు, పూర్వ విద్యార్థులు, పాల్గొన్నారు.

# రైతు బజార్ ను సద్వినియోగం చేసుకోవాలి

**- మార్కెట్ కమిటీ చైర్మన్ వెలుముల స్వరూప**

**సూర్య సిరిసిల్ల టౌన్**



జూన్ 15 నుండి సిరిసిల్ల రైతు బజార్ లో కూరగాయలు, చేపలు,మాంసం,కోళ్లు అమ్మకాలు జరుగుతాయని సిరిసిల్ల మార్కెట్ కమిటీ చైర్మన్ వెలుముల స్వరూప తిరుపతిరెడ్డి తెలిపారు. నిరుపయోగంగా ఉన్న సిరిసిల్ల రైతు బజార్ ను వాడకంలోకి తీసుకురావడం కోసం సిరిసిల్ల రైతు బజార్లో చేపలు,పండ్ల విక్రయదారులతో సమావేశం నిర్వహించారు.కోట్ల రూపాయలతో నిర్మించిన రైతు బజార్ నిరుపయోగంగా ఉన్నదని మీరంతా దీనిని సద్వినియోగం చేసుకొని అమ్మకాలు జరపాలని కోరారు.మీకు కావాల్సిన అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు.పట్టణ ప్రజలు ఈనెల 15 నుండి సిరిసిల్ల రైతు బజార్లో అన్ని రకాల విక్రయాలు జరుగుతాయని ప్రతి ఒక్కరు రైతు బజార్ కు వచ్చి కొనుగోలు చేయాల న్నారు.సిరిసిల్ల పట్టణంలో పలుచోట్ల రోడ్ల ప్రక్కన, డ్రైనేజీ పక్కన చేపల విక్రయాలు జరుపకుండా చూస్తామని అన్నారు.ప్రతి ఒక్కరు రైతు బజార్ లో చేపలు, కూరగా యలు,మాంసం,కోళ్లు,పండ్లు అమ్మకాలు జరపాలని కోరారు.ఈ సమావే శంలో జిల్లా అగ్రికల్చర్ ఆఫీసర్ అఫ్జల్ బేగం,జిల్లా ఫిషరీస్ ఆఫీసర్ సౌజన్య,రాజు,సొసైటీ అధ్యక్షులు వంగల రాజనర్సు,ఉపాధ్యక్షుడు కూర కిషన్,ప్రధాన కార్యదర్శి గడప రమేష్,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు ఆడేపు జగన్,నక్క నరసయ్య,దుబాల వెంకటేశం, ఖాజా తదితరులు పాల్గొన్నారు.